ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
సోమవారం 15-12-2025 పేజీలు : 06



3

సైన్స్ ఫెయిర్ లతో విద్యార్థుల్లో దాగి ఉన్న

## నైపుణ్యాలను వెలికి తీయొచ్చు

- ఇస్రో మాజీ శాస్త్రవేత్త డా. ఎం శ్రీరామ చంద్రమూర్తి

- ప్లాటినం జూబ్లీ హైస్కూల్లో ఘనంగా సైన్స్ ఫెయిర్



# రెండో విడత కాంగ్రెస్‌దే..

వరంగల్, డిసెంబరు 14: పంచాయతీ ఎన్నికల్లో పార్టీల గుర్తులు లేకున్నా పోటీలో ఉన్న అభ్యర్థులు వివిధ రాజకీయ పార్టీల మద్దతుదారులుగా ఉండగా, పల్లె జనాలు అధికార పార్టీ వైపే మొగ్గు చూపారు. జిల్లాలో ఆదివారం ముగిసిన మలి విడత పంచాయతీ సమరంలో అధికార కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు మెజార్టీ స్థానాల్లో గెలిచారు. రాష్ట్రంలో బలమైన ప్రతిపక్షం, జిల్లాలో ఒక ఎమ్మెల్యే ఉన్న బీఆర్ఎస్ బల పరిచిన అభ్యర్థులు ఆశించిన ఫలితాలు సాధించకున్నా పలు మండలాల్లో సత్తా చాటారు. గత ఎన్నికల్లో విజయ దుందుభి మోగించిన బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థులు ఈ సారి కొన్న పంచాయతీల కు పరిమితమై కారు రెండో స్థానంలో నిలిచింది. అయితే ప్రస్తుతం జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ ఆధిక్యత సాధించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. జిల్లాలో మలి విడత పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తాచాటినట్లయింది.



## శక్తి మిల్క్ పార్లర్ ప్రారంభించిన నాగుర్ల

6 లో..





## బిఆర్ఎస్‌లో చేరిన మాజీ జెడ్పీటీసీ

హనుమకొండ డిసెంబర్ 14,(ప్రజా జ్యోతి):
కాంగ్రెస్ లో కొనసాగుతున్న నడికుడ మండల మాజీ జెడ్పీటీసీ కోడెపాక సుమలత కరుణాకర్ మరియు మాజీ ఎంపీటీసీ కోడెపాక సమ్మయ్య ఆ పార్టీకి రాజీనామా చేస్తూ పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబన్ని పరామర్శించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్

**పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**

**రాయపర్తి డిసెంబర్ 14 ప్రజా జ్యోతిః** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం గన్నరం గ్రామంలోబీఆర్ఎస్ పార్టీ నాయకులు నందనబోయిన సోమలక్ష్మి ఇటీవల అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబన్ని పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, సంకినేని ఎల్లస్వామి, తాజా సర్పంచ్ గద్దం విజయ సమ్మయ్య గ్రామ పార్టీ అధ్యక్షులు ఊళ్లేంగల సుధాకర్,మాజీ సర్పంచ్ లు కుక్కల భాస్కర్, పెద్దాపురం,పార్టీ ముఖ్య నాయకులు గజేందర్



రెడ్డి, గుడెల్లి పాపయ్య, వెంకట చారీ, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

# బ్యాట్ గుర్తుపై ఓటువేసి అఖండ మెజారిటీతో గెలిపించండి

**- వెంకటాపురం మేజర్ పంచాయితీని అభివృద్ధి చేస్తా**

**- కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి తాటి సరస్వతి**

**వెంకటాపురం,డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి):** బ్యాట్ గుర్తుపై ఓటేసి ఆశీర్వదించి అఖండ మెజారిటీతో గెలిపిస్తే ఎమ్మెల్యే,ఎంపీ,మంత్రులు,స్థానిక పార్టీ నాయకుల సహకారంతో వెంకటాపురం మేజర్ గ్రామపంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తాటి సరస్వతి అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం వందలాది మంది పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి మండల కేంద్రంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న దుకాణ సముదాయాలు,ఇళ్లల్లోకి వెళ్లి ఈనెల 17న జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లనుకోరారు.ఈసందర్భంగాఆమెమాట్లాడుతూ..వెంకటాపుర మేజర్ పంచాయతీలో పారిశుద్ధ సమస్యను పరిష్కరిస్తానని,ప్రజా సంక్షేమమే ధ్యేయంగా గ్రామాభివృద్ధి కోసం నిజాయితీగా ప్రజా సేవకురాలుగా పనిచేస్తానని అన్నారు.గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రజల సలహాలు,సూచనల మేరకు వార్డు సభ్యులతో కలిసి ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ



సీనియర్ నాయకులు పిఏసిఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిడెం సాంబశివరావు,యువ నాయకులు బాలసాని వేణు,యూత్ అధ్యక్షులు చిట్టెం సాయికృష్ణ,మాజీ ఎంపిటిసి గార్లపాటి రవి,సొసైటీ సభ్యులు పల్నాటి ప్రకాష్ రావు,నాయకులు శ్రీరాముల రమేష్,పల్నాటి నాగేశ్వరరావు,కాల్వసుందర్రావు,గోవిందు,నాగేశ్వరరావు,కిరణ్,వినోద్,పార్టీ కార్యకర్తలు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భగవద్గీత ద్వారా ఆత్మసాక్షాత్కారం

**భగవద్గీత ప్రాముఖ్యతను ప్రచారం చేస్తున్న ప్రబోధా సేవ సమితి హుజురాబాద్ కమిటీ సభ్యులు**

**జమ్మికుంట డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి):** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం విలాసాగర్ ,గంగ్రపల్లి గ్రామాలలో శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామివారి దివ్య ఆశీస్సులతో ఆదివారం ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథాలను ఇంటింటికి ప్రచార వాహనం ద్వారా ప్రచార సభ్యులతో వెళ్లి త్రైత సిద్ధాంతం గొప్పతనం తెలియజేశారు. కమిటీ అధ్యక్షుడు రావుల తిరుపతి చారి మాట్లాడుతూ,త్రైత సిద్ధాంతం వంటి ఆధ్యాత్మిక గ్రంథాల ద్వారా దేవాలయాల నిజమైన అర్థం మనకు తెలియజేస్తుందని శరీరం ఆలయమైతే అందులోని ఆత్మను దైవంగా భావించి నడుచుకోవడమే నిజమైన జ్ఞానం అని భగవద్గీతను చదవడం ద్వారా ఆత్మసాక్షాత్కారం కలుగుతుందని ప్రతి ఒక్కరూ కర్మయోగం విశిష్టతను తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక



హుజురాబాద్ కమిటీ అధ్యక్షుడు రావుల తిరుపతి చారి, సభ్యులు శ్రీరామోజు సతీష్ చారి, రమేష్ చారి, గోపికృష్ణ, కుమారస్వామి, వంశీకృష్ణ, సంతోష్, రమేష్, రాహుల్ చారి, శ్రావణ్ చారి, అభిరామ్ చారి, సిద్ధార్థ్ చారి, జ్యోతి, చంద్రమ్మ, శకుంతల, సరిత, సుమలత, ప్రియాంక, అద్వితీయ, ఆశ్రిత, తదితరులు పాల్గొన్నారు.

# పాడి శెట్టి గణేష్ పై బిఆర్ఎస్ పార్టీ సస్పెన్షన్ ఎత్తివేత

**శాయంపేట డిసెంబర్ 14 ప్రజా జ్యోతి :** టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉద్యమకారుల హనుమకొండ జిల్లా అధ్యక్షులు శాయంపేట గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు పాడిశెట్టి గణేష్ ను తిరిగి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్టు మాజీ ఎమ్మెల్యే భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గండ్ర వెంకటరమణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.అందరం కలిసి సమన్వయంతో



కలిసికట్టుగా పనిచేసే గ్రామపంచాయతీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మనోహర్ రెడ్డి మాజీ ఎంపీపీ మెం తిరుపతి రెడ్డి శాయంపేట మాజీ ఉపసర్పంచ్ దిండపెల్లి సుమన్ మండల నాయకులు ముంజర నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో మంత్రి సీతక్కకు నిరసన సెగ



**డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం సింగారం గ్రామంలో మంత్రి సీతక్కను నిలదీసిన గిరిజనులు గిరిజన గ్రామాల్లో పట్టు కోల్పోతున్న మంత్రి సీతక్క ఏటూరు గ్రామపంచాయతీలో ఆదివారం మంత్రి సీతక్క కు ఎన్నికల ప్రచారంలో ప్రజల నుంచి నిరసన సెగ తగిలింది. మంత్రి సొంత ఇలాకాలోనే గిరిజనులు, ప్రజలు మాకు ఏమిచ్చారని నిలదీశారు. ఉన్నోళ్లకే ఇందిరమ్మ ఇళ్లు, ప్రభుత్వ లబ్ధి చేకూరుతుందని, పేదలకు ఏమి ఇచ్చారంటూ గట్టిగానే నిలదీయడంతో చేసేదేమీ లేక మంత్రి అక్కడి నుంచి జారుకున్నారు.సర్పంచ్ ఎన్నికల ప్రచారానికి మంత్రి సీతక్క రావడంపై ప్రజలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. తమ అభ్యర్థులను గెలిపించుకుంటే ప్రజలు ఎవరు ఎదురు తిరగరని ముందస్తు ప్రణాళిక వేసుకున్నట్లు గుసగుసలు వినబడుతున్నాయి.

# కత్తెర గుర్తుకు ఓటువేసి గెలిపించండి

**- గ్రామ అభివృద్ధి ధ్యేయంగా సేవకురాలిగా పనిచేస్తా**

**- బెస్తగూడెం గ్రామ సర్పంచ్ అభ్యర్థి మడే భీమేశ్వరి**

**వెంకటాపురం,డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి) :** కత్తెర గుర్తుకు ఓటువేసి ఆశీర్వదించి గెలిపిస్తే ప్రజల అడుగుజాడల్లో నడుస్తూ అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,జిల్లా మంత్రి సీతక్క,ఈ ప్రాంత వాసి మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ సహకారంతో పంచాయతీని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బెస్తగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ గా పోటీ చేస్తున్న మడే భీమేశ్వరి అన్నారు.ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మన్యం సునీల్ బాబు,వార్డు సభ్యులతో కలిసి ప్రచారం చేస్తూ మాట్లాడారు.గ్రామంలో ఉంటూ ప్రజల కోరిక మేరకు గ్రామ అభివృద్ధికి తోడ్పడతానని,ప్రజా సేవే మా ధ్యేయమని,ప్రజా ఆశీర్వాదమే మా బలం,బలగం అని తెలిపారు.బెస్తగూడెం పంచాయతీ పరిధిలోని గ్రామాలలో డ్రైనేజీ,రోడ్లు,వీధిలైట్ల ఏర్పాటుతో పాటు చదువుకున్న యువతీ,యువకులకు ఉద్యోగాల కల్పన కోసం కృషి చేస్తానని అన్నారు.అనంతరం సునీల్ బాబు మాట్లాడుతూ..10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో పంచాయితీలో ఒక్క ఇల్లుకూడా ఇవ్వలేదని,గ్రామాలలో అంతర్గత రోడ్ల నిర్మాణం చేపట్టలేదని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక రైతులకు రెండు లక్షల రుణమాఫీ,మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం,200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు,500 కే గ్యాస్ బండ,ఎంతోకాలంగా రేషన్ కార్డులు లేని వాళ్లకు కార్డులు ఇచ్చి సన్న బియ్యం అందిస్తుందని,అలాగే గ్రామాల్లో సిసి రోడ్లు,మొదటి విడతగా అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని తెలిపారు.వెంకటాపురం మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకున్నట్లయితే ఎన్నో సంక్షేమ పథకాలను పొందవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సైన్స్ ఫెయిర్ లతో విద్యార్థుల్లో దాగిఉన్న నైపుణ్యాలను వెలికి తీయొచ్చు

**- ఇస్రో మాజీ శాస్త్రవేత్త డా. ఎం శ్రీరామ చంద్రమూర్తి- ప్లాటినం జూబ్లీ హైస్కూల్లో ఘనంగా సైన్స్ ఫెయిర్**



**వరంగల్ సిటీ, డిసెంబర్ 14(ప్రజాజ్యోతి):** వరంగల్ నగరంలోని అబ్బనికుంటలో గల ప్లాటినం జూబ్లీ హై స్కూల్ (ఆగా ఖాన్ ఎడ్యుకేషన్ సర్వీస్ ఇండియా) వారి ఆధ్వర్యంలో సైన్స్ ఫెయిర్ ఐసార్డ్ 2025ను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఇట్టి సైన్స్ ఫెయిర్ కు వరంగల్ ట్రై సిటీ లోని150 పాఠశాలలకు ఆహ్వాన పత్రికలను అందజేశారు. వివిధ పాఠశాల నుండి 120 ఎగ్జిబిట్స్ ను 240 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ఉదయం ముఖ్యఅతిథిగా డాక్టర్ సిహెచ్. రవీందర్ హాజరై ముఖ్య అతిధి మాట్లాడుతూ ఐన్ స్టీన్ న్యూటన్ ఎన్నో ప్రయత్నాల తర్వాత ఆ ప్రయత్నాల నుండి కొత్త విషయాలు నేర్చుకుంటూ నూతన ఆవిష్కరణ చేశారని తెలిపారు. విద్యార్థులు మేడం క్యూరీ, కల్పనచావ్లా లను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా సహకారం అందించాలన్నారు. సైన్స్ అనేది కేవలం తరగతి గదిలో నేర్చుకునేదే కాదు ఏమిటి ?ఎందుకు? ఎలా? అని ప్రశ్నించుకోవాలని జీవితానికి అప్లై చేసుకొని, విషయాలను అవగాహన చేసుకుని, నేర్చుకోవాలని అన్నారు. పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ఉత్తం చటర్జీ తన స్వాగత ఉపన్యాసంలో సైన్స్ ఫెయిర్ల నుండి విద్యార్థులు నూతన విషయాలను తెలుసుకొని అభ్యసించాలన్నారు. సైన్స్ ఫెయిర్ నిర్వహించడం వలన విద్యార్థులు ఎన్నో కొత్త విషయాలను గ్రహిస్తారన్నారు. ఈ ప్రదర్శనలోని థీమ్స్ వాటర్ రిసోర్స్ మేనేజ్మెంట్, వేస్ట్ టు వెల్త్ క్రియేషన్, డిజాస్టర్ మేనేజ్మెంట్, మీడియా అండ్ ఎంటర్టైన్మెంట్, అగ్రికల్చర్ హెల్త్ కేర్, నేచురల్ రిసోర్సెస్ అండ్ ఇట్స్ మేనేజ్మెంట్, స్పేస్ అండ్ రీసెర్చ్ విభాగంలో జూనియర్స్, సీనియర్స్ విభాగాలలో ప్రదర్శనలు ప్రదర్శించారు. న్యాయ నిర్ణేతలుగా డాక్టర్ సిహెచ్. రవీందర్, డాక్టర్ కె. శ్రవణ్ కుమార్, డాక్టర్ పి. మహేష్ ,డాక్టర్ ఈ. బాలకృష్ణ, డాక్టర్ పి. పార్వతి, డాక్టర్ జి. ప్రణీత్ లు వ్యవహరించారు. విద్యార్థుల ప్రతిభను, సృజనాత్మకతను బట్టి బహుమతులకు ఆరు నమూనాలను ఎంపిక చేశారు. **జూనియర్స్ విభాగంలో:**ప్రధమ బహుమతి వైష్ణవి మరియు మనోజ్ఞ సెంట్ మేరీస్ విద్యానికేతన్ హై స్కూల్, ప్రజ్ఞాపూర్, సిద్దిపేట్, ద్వితీయ బహుమతి సన్నీ ప్లాటినం జూబ్లీహిల్స్ స్కూల్ వరంగల్, తృతీయ బహుమతి అస్రా మరియు సాదియా అల్ నూర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఎల్బీనగర్, వరంగల్ అందుకున్నారు. **సీనియర్స్ విభాగంలో:**ప్రధమ బహుమతి సఫియా సుల్తానా , విజ్ డం హైస్కూల్ వరంగల్, ద్వితీయ బహుమతి అదిక్రిత్ మరియు శ్రీరామ్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, తృతీయ బహుమతి ఆదిత్య అండ్ రిషిత్ ప్లాటినం జూబ్లీ హై స్కూల్ లను ఎంపిక చేశారు. జూనియర్ సీనియర్ విభాగంలో కన్సోలేషన్ ప్రైజ్ మనీ ఆరుగురికి ఇవ్వడం జరిగింది. అనంతరం సాయంత్రం స్వాగత నృత్యంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇస్రో సైంటిస్ట్ డాక్టర్ ఎం. శ్రీరామ చంద్రమూర్తి పాల్గొన్నారు. ఈ సైన్స్ ఫెయిర్ లో ఎంపికైన విద్యార్థులకు నగదు బహుమతులను, ప్రశంసాపత్రాలను అందజేసినారు. ముఖ్య అతిథి మాట్లాడుతూ విద్యార్థుల్లో నిగూఢంగా దాగి ఉన్న నైపుణ్యాలను ఇలాంటి సైన్స్ ఫెయిర్ ల ద్వారా వెలికి తీయవచ్చని అన్నారు. నేటి బాలలే రేపటి శాస్త్రవేత్తలని తెలియజేసినారు. చివరగా పాఠశాల ప్రిన్సిపల్ జగదీష్ పేచె మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్నటువంటి నైపుణ్యాలను సైన్స్ ఫెయిర్ ద్వారా వెలికితీస్తున్నామని ఇలాంటి ప్రదర్శనల ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని నూతన ఆవిష్కరణలు భవిష్యత్తులో చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు పాల్గొన్న విద్యార్థులకు, తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయ బృందానికి ధన్యవాదాలు తెలిపారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన

**నూతన సర్పంచ్ కొడారి హైమావతి ధనుంజయ్**

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 14:** గణపురం మండలం నగరంపల్లి గ్రామపంచాయతీ పరిధి ఆమ్లెట్ విలేజ్ మాదరావుపల్లి గ్రామంలో ఎన్నికల హామీ మేరకు మృతి చెందిన కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన నూతన సర్పంచ్ కొడారి హైమావతి ధనుంజయ్జరిగిన ఎన్నికల్లో నగరం పల్లె గ్రామస్తులకు ఇచ్చిన హామీ మేరకు గ్రామంలో మృతి చెందిన పబ్బ రాములు



కుటుంబానికి నేడు 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి, కనకరాజు విక్రమ్ ప్రభాకర్ రెడ్డి శ్రీను చెవి రాజు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ గా అవకాశం ఇస్తే ఊరు కోసం పనిచేస్తా

**చిన్న కాళేశ్వరం రైతులకు అన్యాయం జరగకుండ చూస్తా**

**కోతులు లేని గ్రామంగా తీర్చిదిద్దుతా -హాసినాభాను అక్బర్ ఖాన్**

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ గ్రామ సర్పంచ్ గా అవకాశం ఇస్తే ఊరు కోసం పనిచేసి మీ మన్ననలు పొందుతానని ప్రధానంగా చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రైతులు నష్టపోకుండా చూసే బాధ్యత నాదేనని హాసీనభాను అక్బర్ ఖాన్ అన్నారు. అదే కాకుండా గ్రామంలో కోతుల బెడద లేకుండా శాశ్వత పరిష్కారం చూపిస్తానని గ్రామంలో యువతకు ఉపాధి అవకాశాలు వచ్చేలా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లి జాబ్ మేళా ఏర్పాటుకు కృషి చేస్తానని గ్రామంలో



డ్రైనేజ్ సమస్యలు సీసీ రోడ్లు కమ్యూనిటీ హాల్ వీధిలైట్లు ఇండోర్ స్టేడియం గ్రామానికి కావలసిన ప్రతిదీ పరిష్కరించి న్యాయం చేస్తానని హాసీనాబాద్ అక్బర్ ఖాన్ అన్నారు. గ్రామాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిద్ది గ్రామ అభివృద్ధికి పాటు పడతానని గ్రామ ప్రజలు లేడీ పర్సు గురుకు ఓటు వేసి నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని పేర్కొన్నారు.

# నూతన సర్పంచ్ ను ఘనంగా సన్మానించిన

**మున్నూరుకాపు సంఘము నాయకులు**



**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్14:** గణపురం మేజర్ గ్రామ పంచాయతీ నూతన గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన కటుకూరి రాధిక శ్రీనివాస్ లను ఆదివారం ఉదయం గణపురం గ్రామ మున్నూరు కాపు పటేల్స్ పరపతి సంఘం అధ్యక్షుడు బోట్ల శ్రీనివాస్ పటేల్ ఆధ్వర్యంలో గణపురం గ్రామ మున్నూరుకాపు పటేల్స్ పరపతి సంఘము సభ్యులతో ఘనంగా శాలువా పూలకుండీ స్వీట్లతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గణపురం మండల మున్నూరుకాపు సంఘము అధ్యక్షుడు పుప్పాల దీపక్ పటేల్, సంఘం సభ్యులు ఆవుల రవి కిరణ్ పటేల్, చెలుమల్ల సంపత్ పటేల్, కోవ్వూరి శ్రీనివాస్ పటేల్,చెరుకు నర్సింగం పటేల్,విడిదినేని శంకర్ పటేల్ సిరంగి రాజేశ్వరరావు పటేల్, సిరంగి సుదయ్య పటేల్ ,తోట రవి పటేల్, కొవ్వూరు మహేందర్ పటేల్, బోట్ల రాజు పటేల్,తోట నవీన్ కుమార్ పటేల్, సుంకరి రమేష్ పటేల్ పత్తే%శీ% రాజు పటేల్ పత్తేం ప్రభాకర్ పటేల్ పత్తేం శివ పటేల్, పత్తేం రవి పటేల్ సిరంగి భద్రయ్య పటేల్ మిడిపెల్లి బాబురావు పటేల్ దేవ గణేష్ పటేల్ చింతనిప్పుల సంపత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో బుద్ధారం గ్రామ మాజీ సర్పంచ్ విడిదినేని అశోక్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# సన్నూరు గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపిస్తాం

**గ్రామ సర్పంచ్ చిన్న పాక రజిత రాంబాబు**

**రాయపర్తి డిసెంబర్ 14 ప్రజాజ్యోతి:**సన్నూరు గ్రామాన్ని ప్రగతి పదములో నడిపింప చేస్తానని నుతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ చిన్నపాక రజిత రాంబాబు అన్నారు. శనివారం మండలంలోని సన్నూరు గ్రామంలో విలేకరుల సమావేశంలో పాల్గొని వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచిగా తనను భారీ మెజారిటీతో గెలిపించినందుకు గ్రామ ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞత అభివందనాలు తెలుపుతున్నమని తెలిపారు. తన మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామీణ అభివృద్ధి లక్ష్యంగా పనిచేసే గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చి దిద్దుతామని తెలిపారు. గ్రామంలో ఎవరికీ ఎలాంటి సమస్యలున్న తలలో నాలుకల్లా ఉంటూ గ్రామాభివృద్ధి తన లక్ష్యంగా పనిచేస్తానని రజిత రాంబాబు తెలిపారు.



# బీద కుటుంబానికి సనాతన హిందూ సేవా సమితి చేయూత




**వరంగల్ సిటీ, డిసెంబర్ 14(ప్రజాజ్యోతి):** సనాతన హిందూ సేవా సమితి వారి 138 వ సేవా కార్యక్రమంలో ఓ బీద కుటుంబానికి సహాయం అందజేశారు. నగరంలోని ఎస్ఆర్ఆర్ తోట ప్రాంతానికి చెందిన వల్లాల సునీత అనే మహిళ చిన్నవయసులోనే భర్తను కోల్పోయి ముగ్గురు పిల్లల చదువులు, పోషణ భారంగా మారి ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉంది. విషయం తెలుసుకున్న సనాతన హిందూ సేవా సమితి బాధ్యులు ఆదివారం సునీత కుటుంబానికి రెండు నెలలకు సరిపడా బియ్యం మరియు నిత్యావసరాలు అందజేశారు.. ఈ కార్యక్రమంలో గ్రూప్ వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నగేష్, అధ్యక్షుడు మిట్టపెల్లి వేణు, సలహాదారు అంచూరి వేణుగోపాల్, కోశాధికారి మండల లక్ష్మణ్,, గ్రూప్ సభ్యులు పేర్న భరత్, బడుగు రాము, గంగిడి ధర్మారెడ్డి, బైరిశెట్టి కార్తీక్, చందా రమేష్, దిడ్డి మోహన్, ఆవునూరి రాజేష్, ఆకుతోట కిరణ్, చింతం రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత



**ఖానాపూర్/నవంబర్ 14 (ప్రజా జ్యోతి):** ఖానాపూర్ మండలం అశోక్ నగర్ కు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కోల వెంకటేశ్వర్లు ఇటీవల మృతి చెందారు. తెలుగుదేశం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం వెంకటేశ్వర్లు కుమారుడు నిరంజన్ తో పాటు వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి, 50 కేజీల బియ్యం, రూ.5000 రూపాయలు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోదాటి దేవేందర్ రావు, ఎల్లబోయిన సతీష్, ఎల్ల బోయిన సత్యనారాయణ, వేంశెట్టి రత్నసాగర్, కొట్టెంనరసయ్య, బాల్య వెంకన్న, వడ్లకొండ వెంకన్న గుండ్ల లక్ష్మయ్య, నూకల వెంకటేశ్వర్లు, భూక్యరాజు, నాయిని కుమార్ తదితరులు పాల్గొన్నారు.


## కోటగుళ్ళు గోమాతలకు దాన బస్తాల వికరణ



**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 14 :** ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు తేలు మహేష్, దివ్య ల కుమార్తె లు సమన్వి శ్రీ విహాన్వి శ్రీ ల జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు. గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన దంపతులకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## జఫర్ గడ్ 7వ వార్డు మెంబర్ గా పట్టపూరి భాగ్యలక్ష్మి ఘన విజయం

**ప్రజా జ్యోతి జఫర్ గడ్ 15.12.2025:** జఫర్ గడ్ మేజర్ గ్రామ పంచాయతీ ఎనిమిదవ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వార్డు సభ్యురాలు పట్టపూరి భాగ్య లక్ష్మి కి 171 ఓట్లు రాగా ఓట్లు 1ఓటు పోస్టల్ బ్యాలెట్.మొత్తం పోలైన ఓట్లు 267 క కాగా తన సమీప అభ్యర్థి మాతారాశి రమేష్ కి 97 ఓట్లు రాగా చెల్లని ఓట్లు 4 రాగా మరియు నోటా కు ఒక ఓటు వచ్చాయి64 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించింది. ఈ సందర్భంగా పట్టపూరి భాగ్య లక్ష్మీ దాసు మాట్లాడుతూ నన్ను 7వ వార్డు మెంబర్ గా ఎన్నుకొని గెలిపించిన, అదే విధంగా నా గెలుపు కు కృషి చేసిన నా వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. రాబోయే ఐదు సంవత్సరాలు నా వార్డును స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహాయ సహకారాలతో అభివృద్ధి చేస్తానని తెలిపారు.



# ప్రశాంతం గా రెండవ విడత పోలింగ్ 88.52 శాతం పోలింగ్ నమోదు

### పోలింగ్ నిర్వహణ ను పరిశీలించిన అబ్జర్వర్, కలెక్టర్

**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 14 ( ప్రజాజ్యోతి) :** జిల్లాలో రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ప్రశాంతం గా ముగిసిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. ఉదయం 7.00 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగిన పోలింగ్ లో 88.52శాతం నమోదు అయ్యిందన్నారు. ముందుగా కలెక్టరెట్ లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళి ని పరిశీలించారు. అనంతరం పెంబర్తి, శామీర్ పేట్, తమ్మడ్ పల్లి లో పోలింగ్ కేంద్రాలను జనరల్ అబ్జర్వర్ రవి కిరణ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి అక్కడ జరుగుతున్న పోలింగ్ నిర్వహణను నిశితంగా పరిశీలించారు.

పోలీస్ బందోబస్తు, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలను, పోలింగ్ అధికారుల పని తీరును అబ్జర్వర్, కలెక్టర్ పరిశీలించి ఆర్వోలకు, మైక్రో అబ్జర్వర్ లకు పలు సూచనలు ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లు, ఎంపీడీఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## తరిగొప్పుల మండలంలో సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతం అభ్యర్థుల ఘన విజయం




**తరిగొప్పుల డిసెంబర్ 14 ప్రజాజ్యోతి :** తరిగొప్పుల మండలంలో ప్రశాంతంగా జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థులు ఘన విజయం సాధించారు. తరిగొప్పులలో అర్జుల జ్యోతి మధుసూదన్ రెడ్డి (కాంగ్రెస్), అక్కరాజుపల్లిలో మంచినీళ్ల రాజు (బీఆర్ఎస్), పోతారంలో సుంకు అంజయ్య (కాంగ్రెస్), మరియాపురంలో ఎర్రా సుజాత ప్రవీణ్ రెడ్డి (కాంగ్రెస్), నర్సాపూర్‌లో కొండ్రా తార కుమార్ (కాంగ్రెస్), అబ్దుల్‌నాగారంలో కావటి సుధాకర్ (కాంగ్రెస్), బొంతగట్టు నాగారంలో కుర్ర మల్లయ్య (స్వతంత్ర), బోత్తల పర్రెలో భూక్య రవి (బీఆర్ఎస్), జాల్బాయి తండాలో లకుపతి (కాంగ్రెస్) విజయం సాధించారు. మానసిన్ తండాలో కత్తుల కొమురయ్య (కాంగ్రెస్) ఏకగ్రీవంగా, కొత్త తండాలో భూక్య ధనుష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బొజ్జ తండాలో లావుడియా సుగుణ బీమా (కాంగ్రెస్), వచ్చ తండాలో గూగులోతు లలిత రాజు (బీఆర్ఎస్), అంకుశాపూర్‌లో బైకాని రామ బాలరాజ్ (కాంగ్రెస్), సోలిపురం దండం శ్రీనివాస్ (బీఆర్ఎస్) గెలుపొందారు. గెలిచిన అభ్యర్థులకు గ్రామస్తులు శుభాకాంక్షలు తెలుపుతూ సంబరాలు నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ భీమా శర్మల పర్యవేక్షణలో సీఐలు జానకి రామ్ రెడ్డి, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి గొడవలకు తావు లేకుండా ఎన్నికలు ముగియడంలో ప్రజలు సహకరించినందుకు అధికారులు ధన్యవాదాలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ లో చేరిన బీజేపీ గ్రామశాఖ అధ్యక్షుడు గోర దేవయ్య

### కండువకప్పి పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాపు

**కాళేశ్వరం ప్రజాజ్యోతి (డిసెంబర్14):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామంలో గ్రామశాఖ అధ్యక్షుడు గోర దేవయ్య. ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు నియోజకవర్గంతో పాటు రాష్ట్ర లో చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితుడై పార్టీలో చేరారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాపు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ పి ఎ ఎస్సీ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కామిడీ శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పవన్ శర్మ, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు లేతకరి రాజబాపు,మాజీ ఎంపీపీ బందేల అత్తమ్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యం సెట్, గ్రామ శాఖ అధ్యక్షుడు మంగాయి లక్ష్మణ్, మాచర్ల అరుణ్,అరుణ్, సీతయ్య, గంగపుత్రులు తదితరులు పాల్గొన్నారు.



# పలిమెల మండలంలో కాంగ్రెస్ విజయకేతనం

### - అన్ని గ్రామ పంచాయతీలు కాంగ్రెస్ కైవసం



**పలిమెల డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలంలో స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఆదివారం రోజున విజయ కేతనం ఎగురవేసింది. స్థానిక ఎన్నికలలో భాగంగా మండలంలోని ఎనిమిది గ్రామపంచాయతీలలో ఆరు గ్రామ పంచాయతీలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోగా ఒక గ్రామ పంచాయతీ ఇక గ్రీవం కాగా మరో గ్రామ పంచాయతీ లో స్వతంత్ర అభ్యర్థి గెలుపొంది వెంటనే కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగిందని సమాచారం దీంతో పలిమెల మండల అన్ని గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరవేసింది. ఇందులో భాగంగా వరుసగా గ్రామ పంచాయతీలు లెంకలగడ్డలో కోయల్ కార్ మంజుల కాంగ్రెస్ అభ్యర్థి విజయం, పంకెన పాగె వైకుంఠం కాంగ్రెస్ అభ్యర్థి విజయం, మోదేడు మేకల స్వరూప కాంగ్రెస్ అభ్యర్థి విజయం, పలిమేల జవ్వాజి పుష్పలత కాంగ్రెస్ అభ్యర్థి ఏకగ్రీవం, సర్వాయిపేట లంగారి రాజు కాంగ్రెస్ అభ్యర్థి విజయం, దమ్మూరు రాయినేని రాజబాబు స్వతంత్ర అభ్యర్థి విజయం, నీలంపేల్లి పీర్ల రుకుమా కాంగ్రెస్ అభ్యర్థి విజయం, ముకునూర్ గద్దం అనూష కాంగ్రెస్ అభ్యర్థి విజయం తో మండలం మొత్తం కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. దీంతో మండల కాంగ్రెస్ నాయకుల కృషి ఫలించింది. ఎన్నికలలో భాగంగా ప్రత్యర్థుల పోటా పోటీని ఎదుర్కొని సర్పంచ్ అభ్యర్థులకు మనోధైర్యం చెపుతూ గెలుపుదిశగా కృషి చేసి ఫలితం సాధించడంతో పలువురు మండల కాంగ్రెస్ నాయకులను అభినందించడం జరిగింది.

# జఫర్ గడ్ 9వ 10వ వార్డు మెంబర్ లుగా సొంత అన్నదమ్ముల విజయ కేతనం




**ప్రజా జ్యోతి జఫర్ గడ్ 14.12.2025**
జఫర్ గడ్ మేజర్ గ్రామ పంచాయతీ తొమ్మిది వార్డు, పదవ వార్డు బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన ఒకే ఇంట్లో నుండి ఇద్దరు సొంత అన్నదమ్ములు విజయకేతనం ఎగురవేసి గ్రామ ప్రజలను ఆసక్తిని ఆశ్చర్యం ను కలిగించారు, 9వ వార్డు అభ్యర్థి గా పోటీ చేసిన కుక్కల ఓంప్రకాష్ కు 115 ఓట్లు మరియు 1ఓటు పోస్టల్ బ్యాలెట్ కలుపుకొని మొత్తం 116 ఓట్లు రాగా తన సమీప అభ్యర్థి తాటికాయల వెంకటయ్య 70 ఇల్లందుల అంజలి కి 54 ఓట్లు రాగా,కుక్కల ఎల్లయ్య కు 10,తాటికాయల హరికృష్ణ 1,చెల్లని ఓట్లు 5 రాగా మరియు నోటా కు రెండు వచ్చాయి. మొత్తం వార్డు ఓట్లు 257 పోలైనవి. 46ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు.అదే విధంగా 10 వార్డు లో మొత్తం పోలైన ఓట్లు 273 కాగా బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కుక్కల రాజ్ కుమార్ కు 174 రాగా తన సమీప కాంగ్రెస్ పార్టీ బల పరిచిన అభ్యర్థి మొగిలి పాక ఉదయ్ కిరణ్ కు 82 రాగా బి ఆర్ ఎస్ అభ్యర్థి రాజ్ కుమార్ 92 ఓట్ల మెజారిటీ తో విజయం కేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా .ఇద్దరుఅన్న దమ్ములు ఓం ప్రకాష్, రాజకుమార్ లు మాట్లాడుతూ మా సోదరులను ఆదరించి మాకు రాజకీయ ఓనామాలకు శ్రీకారం చేసి తొమ్మిది, పదవ వార్డు మెంబర్ లు గా ఎన్నుకొని మమ్మల్ని మెజారిటీ తో గెలిపించిన, అదే విధంగా మా గెలుపు కు కృషి చేసిన రెండు వార్డుల ఓటర్ ప్రజలకు మా శ్రేయోభిలాషులకుశిరస్సు వంచి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. రాబోయే ఐదు సంవత్సరాలు మా వార్డులను పెద్దల సహాయ సహకార లతో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని మేము ఇద్దరం అన్న దమ్ములం తెలియ జేస్తున్నాము..

# సన్నూరు గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ సన్మానించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్

**శ్రీనివాస్ రెడ్డి**



**రాయపర్తి డిసెంబర్ 14 ప్రజా జ్యోతి:**
వరంగల్ జిల్లారాయపర్తి మండలం సన్నూర్ లో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన సర్పంచ్ అభ్యర్థి చిన్నపాక రజిత రాంబాబు, మరియు ఉపసర్పంచ్ చీకటి కర్ణాకర్ల ను ఆదివారం శాలువతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధి గజావెల్లి ప్రసాద్ మండల పార్టీ నాయకులు చిలువేరు సాయి గౌడ్,గ్రామ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమడూర్ యువ న్యాయవాది వేణుకు హైకోర్టులో ఘన స్వాగతం



**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి) :**
జనగామ జిల్లా పెద్దమడూరు గ్రామానికి చెందిన నాగిళ్ళ కిష్టయ్య అనసూర్యల కుమారుడు యువ న్యాయవాది నాగిళ్ళ వేణు న్యాయ రంగంలో అడుగుపెట్టిన సందర్భంగా హైకోర్టులో లాయర్ లు ఘనంగా సన్మానించారు. తెలంగాణ బార్ కౌన్సిల్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, న్యాయ విద్యార్థులు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. వేణు చిన్న వయసులోనే న్యాయ రంగంపై ఆసక్తి చూపి, క్రమశిక్షణతో కష్టపడి ఈ స్థాయికి చేరుకున్నారని, ఈ స్థాయి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకం అని అభిప్రాయపడ్డాడు. గ్రామీణ నేపథ్యం ఉన్న వేణు ఎంతో కష్టపడి , పట్టుదలతో "లా" విద్యను పూర్తి చేసి హైకోర్ట్ లో అడ్వకేట్ గా నమోదు అవ్వడం పెద్దమాదురు గ్రామ ప్రజలకు గర్వకారణం అని తెలిపారు. వేణు చిన్న వయసు నుండే సామాజిక సేవ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేవాడు .ఈ కార్యక్రమ సందర్భంగా పెద్దలు ,ప్రముఖులు వేణు ను శాలువాలతో సన్మానించారు. వేణు మాట్లాడుతూ తన విజయానికి కారణం తన తల్లితండ్రులు, భార్య, విద్యను అందించిన గురువులు, కుటుంబ సభ్యులందరు, స్నేహితుల ప్రోత్సాహమే కారణమని తెలిపారు. సమాజానికి న్యాయం జరిగేలా తన వంతు కృషి నేను చేస్తానని అన్నారు. ఖచ్చితంగా అందరికి న్యాయ%శ% చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు బార్ కౌన్సిల్ అసోసియేషన్ సభ్యులు, బంధువులు స్నేహితులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణ కమిటీ ఎన్నిక

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 14:**




గణపురం మండల కేంద్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన శ్రీ ఎల్లమ్మ తల్లి దేవాలయ నిర్మాణ కమిటీ ఎన్నిక ఆదివారం జరిగింది. గణపురం మేజర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ ఆధ్వర్యంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాలతో కమిటీని ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని అన్ని కాలనీల గౌడ కులస్తులకు ప్రాతినిధ్యం కల్పిస్తూ కమిటీని ఎంపిక చేశారు. అధ్యక్షులుగా వడ్లకొండ నారాయణ గౌడ్, గౌరవ అధ్యక్షులుగా తాళ్లపల్లి యాదగిరి గౌడ్, నారగాని దేవేందర్ గౌడ్, ఒల్లాల సుదర్శన్ గౌడ్, ఉపాధ్యక్షులుగా మాదాసు అర్జున్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బత్తిని శివశంకర్ గౌడ్, కార్యదర్శులుగా గుర్రం సురేష్ గౌడ్, గురం సదానంద గౌడ్, సంయుక్త కార్యదర్శిగా మాదాసు మొగిలి గౌడ్, కోశాధికారిగా గడ్డమీద రవి గౌడ్, ప్రచార కార్యదర్శిగా బూర రాజగోపాల్ గౌడ్, సంయుక్త కార్యదర్శులుగా ఉయ్యాల బిక్షపతి గౌడ్, మచ్చిక శంకర్ గౌడ్, ముఖ్య సలహాదారులుగా ఆరెల్లి శంకర్ గౌడ్, మంద అశోక్ గౌడ్, మార్క కొమురయ్య గౌడ్, మొగిలిపాక శ్రీను గౌడ్, బొడిగ సుధాకర్ గౌడ్, పూజారి రవి గౌడ్, దిండు ప్రకాష్ గౌడ్, శ్రీపతి స్వామినాథన్ గౌడ్, మచ్చిక ఆదినారాయణ గౌడ్, మామిండ్ల రామ్మోహన్ గౌడ్, పోశాల రాజయ్య గౌడ్, నాయకపు రఘుపతి గౌడ్, దుర్గం రవి గౌడ్, పాలకుర్తి శాంతయ్య గౌడ్, పచ్చిమట్ల స్వామి గౌడ్, గడ్డమీది సదయ్య గౌడ్, బొడిగ శివ గౌడ్, మచ్చిక రక్షిత్ గౌడ్, బొల్లెపల్లి రాజ్ కుమార్ గౌడ్, గాజర్ల చింటూ గౌడ్ , పెరుమాండ్ల విష్ణువర్ధన్ గౌడ్, పోశాల మహేష్ గౌడ్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు వడ్లకొండ నారాయణ గౌడ్ మాట్లాడుతూ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాలతో ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# ధర్మ రావు పేట గ్రామ ప్రజలకు రుణపడి ఉంటా

**ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం-గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి**

**ధర్మారావు పేట గ్రామ సర్పంచ్ పూజారి రాజేందర్ గౌడ్**



**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 14:** సర్పంచ్ గా అవకాశం ఇచ్చి తమపై నమ్మకంతో గెలిపించిన ధర్మ రావు పేట గ్రామస్థులకు రుణపడి ఉంటానని గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పూజారి రాజేందర్ గౌడ్ అన్నారు సర్పంచ్ గా ఎన్నికైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఆదరించి ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని ముఖ్యంగా కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు శ్రేయోభిలాషులకు తమ గెలుపు అంకితం ఇస్తున్నామన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం పనిచేస్తానని అన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన పరశురాంపల్లి సర్పంచ్



**గణపురంప్రజాజ్యోతి డిసెంబర్ 14 :**
పెద్దాపూర్ సమీపంలోని పెరకపల్లి గ్రామానికి చెందిన పోతరవేణి మమతమనోహర్ యాదవ్ ల కుమార్తె మన్విత నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పరశురాంపల్లి సర్పంచ్ ఉడుత సొంబయ్య యాదవ్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సారయ్య తదితరులు పాల్గొన్నారు.ు

# తరిగొప్పుల మండలంలో సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతం అభ్యర్థుల ఘన విజయం



**తరిగొప్పుల డిసెంబర్ 14 ప్రజాజ్యోతి :** తరిగొప్పుల మండలంలో ప్రశాంతంగా జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థులు ఘన విజయం సాధించారు. తరిగొప్పులలో అర్జుల జ్యోతి మధుసూదన్ రెడ్డి (కాంగ్రెస్), అక్కరాజుపల్లిలో మంచినీళ్ల రాజు (బీఆర్ఎస్), పోతారంలో సుంకు అంజయ్య (కాంగ్రెస్), మరియాపురంలో ఎర్వా సుజాత ప్రవీణ్ రెడ్డి (కాంగ్రెస్), నర్సాపూర్‌లో కొండ్రా తార కుమార్ (కాంగ్రెస్), అబ్దుల్‌నాగారంలో కావటి సుధాకర్ (కాంగ్రెస్), బొంతగట్టు నాగారంలో కుర్ర మల్లయ్య (స్వతంత్ర), బోత్తల పర్రెలో భూక్య రవి (బీఆర్ఎస్), జాల్బాయి తండాలో లకుపతి (కాంగ్రెస్) విజయం సాధించారు. మానసిన్ తండాలో కత్తుల కొమురయ్య (కాంగ్రెస్) ఏకగ్రీవంగా, కొత్త తండాలో భూక్య ధనుష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బొజ్జ తండాలో లావుడియా సుగుణ భీమా (కాంగ్రెస్), వచ్చ్య తండాలో గూగులోతు లలిత రాజు (టీఆర్ఎస్), అంకుశాపూర్‌లో బైకాని రామ బాలరాజ్ (కాంగ్రెస్), సోలిపురం దండం శ్రీనివాస్ (బీఆర్ఎస్) గెలుపొందారు. గెలిచిన అభ్యర్థులకు గ్రామస్తులు శుభాకాంక్షలు తెలుపుతూ సంబరాలు నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ భీమా శర్మల పర్యవేక్షణలో సీఐలు జానకి రామ్ రెడ్డి, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి గొడవలకు తావు లేకుండా ఎన్నికలు ముగియడంలో ప్రజలు సహకరించినందుకు అధికారులు ధన్యవాదాలు తెలిపారు.

# షైన్ స్కాలర్షిప్ టెస్టుకు అనూహ్య స్పందన

**హన్మకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్14, (ప్రజా జ్యోతి):** హన్మకొండలోని షైన్ జూనియర్ కళాశాలలో ఆదివారం నిర్వహించిన షైన్ స్కాలర్షిప్ టెస్ట్ కు అనూహ్య స్పందన లభించినట్లు కళాశాలల ఛైర్మన్ మూగుల కుమార్ యాదవ్ తెలిపారు. ఈ పరీక్షకు 1500 మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్కాలర్షిప్ టెస్ట్కు సహకరించిన తల్లిదండ్రులు, విద్యార్థులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. షైన్ కళాశాలలు ప్రారంభం నుంచే ఐఐటీ, నీట్ వంటి పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ రాష్ట్రంలోనే అగ్రగామి విద్యాసంస్థగా గుర్తింపు పొందాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాలల డైరెక్టర్లు మూగుల రమ, ఎ. కవిత, మూగుల రమేష్ యాదవ్, ప్రిన్సిపాల్స్ మారబోయిన రాజు గౌడ్, పి. శ్రీనివాస్,




ప్రశాంత్, మార్కెటింగ్ ఇంచార్జులు రాజేందర్, బుచ్చిరెడ్డి, అలాగే అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# శక్తి మిల్క్ పార్లర్ ప్రారంభించిన నాగుర్ల





**పరకాల, డిసెంబర్ 14,(ప్రజా జ్యోతి):** పరకాల పట్టణ కేంద్రంలో బస్టాండ్ ఎదురుగా శక్తి పార్లర్ ను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రస్థాయి నాయకులు, రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ప్రారంభించారు. శక్తి డైరీ ఏజెంట్ తీసుకొని పార్లర్ ప్రారంభిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా డైరీ ఏరియా మేనేజర్ సురేష్ మాట్లాడుతూ పరకాల పట్టణ కేంద్రంలో శక్తి మిల్క్ పార్లర్ ను ప్రారంభించడం జరిగిందని, పరకాల చుట్టు పక్కల గ్రామాలకు నాణ్యమైన శక్తి పాలు మరియు పాల ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని అన్నారు.

ఇలాంటి పార్లర్ లతో డైరీ విస్తృత పరచడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మెన్ గందె వెంకటేశ్వర్లు, వరికెల కిషన్ రావు, బాదర్ గాని రాకేష్ , డైరీ సిబ్బంది అశోక్, సాగర్, ఓదెలు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా రెండో విడత ఎన్నికలు

## - రెండో విడతలో స్థానిక ఎన్నికల ఫలితాలు వెల్లడి - కాంగ్రెస్ 6, బీఆర్ఎస్ 4,




**పరకాల, డిసెంబర్ 14, (ప్రజా జ్యోతి):** రెండో విడత స్థానిక సర్పంచ్ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. ఈ విడతలో మొత్తం 10 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగగా, కాంగ్రెస్ పార్టీ 6 చోట్ల, బీఆర్ఎస్ 4 చోట్ల, విజయం సాధించారు.

**గెలుపొందిన అభ్యర్థులు వీరే..**

కామారెడ్డిపల్లి నుంచి కాంగ్రెస్ అభ్యర్థి చిర్ర అనిత, అలియాబాద్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి శాతరాశి సనత్కుమార్ పటేల్, పోచారం కాంగ్రెస్ అభ్యర్థి పెంతల మధుకర్, వేల్లంపల్లి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి మచ్చ మహేందర్, మల్లక్కపేట నుంచి కాంగ్రెస్ అభ్యర్థి దోమ్మటి కవిత, పైడిపల్లి కాంగ్రెస్ నుండి బొచ్చు రమేష్, వెంకటాపూర్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి దుగ్యాల రాజేశ్వరరావు, హైబోత్పల్లి నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి కాసగాని సంపత్, లక్ష్మీపురం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి పల్లెబోయిన గీతారాణి గెలుపొందారు. నాగారం గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి ఏరుకొండ రమాదేవి విజయం సాధించారు.

# గ్రామ అభివృద్ధే నా లక్ష్యం,

## -గంగిరేణి గూడెం గ్రామ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థి ఎండి మగ్దున్ పాషా,




**శాయంపేట డిసెంబర్14 ప్రజా జ్యోతి :** మండలంలోని గంగిరేణి గూడెం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దడమే తన లక్ష్యమని గ్రామ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థి ఎండి మగ్దున్ పాషా అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను తీరుస్తూ, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానన్నారు. గంగిరేణి గూడెం గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు, ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దేందుకు ముందుకు వస్తున్నానని అన్నారు. గ్రామ ప్రజలు మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీలోకి బిఆర్ఎస్ కార్యకర్త



**శాయంపేట డిసెంబర్ 14 ప్రజా జ్యోతి :** మండలంలోని ప్రగతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బోనపల్లి రఘుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ప్రచారం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరై భారీ ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఈ తరుణంలో బిఆర్ ఎస్ పార్టీ కి చెందిన పెద్దిరెడ్డి ఆదిరెడ్డి ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# చల్లాను కలిసిన నూతన పాలకవర్గం



**పరకాల, డిసెంబర్ 14,(ప్రజా జ్యోతి):** మొదటి విడత పంచాయతీ ఎన్నికల్లో నడికూడ మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామ సర్పంచిగా భారీ మెజారిటీతో గెలిచిన పెండ్యాల మహేందర్ రెడ్డి, వార్డు సభ్యులు మరియు గ్రామ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని హన్మకొండలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందచేసి తమ గెలుపుకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మీ సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని నూతన పాలకవర్గం తెలియచేశారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెండ్యాల మహేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ మందోటి రాజు,వార్డు సభ్యులు ఇందుజ, చికిల సునీత,గాజుల వెంకటేష్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

